AG & SG Siddhartha Degree College of Arts & Science in association with IQAC Celebrates College Foundation Day on 12-08-2023. On this Event invited a chief guest as Retired HOD of Economics Sri. Kesava Chandra Sekhara Rao and The Director of Ag & Sg Siddhartha Junior College Sri G.J.P Vinay Kumar are participated and give a brief note about college to the staff members and students.










# గ్రామీణ విద్యాభివృద్ధికి కళాశాల ఏర్పాటు

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాధారిత కుటుంబాల పిల్లల కోసం ఏజీఎస్‌జీఎస్ కళాశాలను స్థాపించారని డైరెక్టరు జి.జె.పి.వినయ్‌కుమార్ అన్నారు. శనివారం కళాశాల వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్

ప్రజాకాంక్ష
13-8-2023, ఆదివారం

# ఘనంగా ఉయ్యూరు ఏజీ అండ్ ఎస్ జి కళాశాల వ్యవస్థాపక దినోత్సవం



ఉయ్యూరు (రమేష్) ప్రజాకాంక్ష, ఆగస్టు 12: కృష్ణా జిల్లా, ఉయ్యూరు స్థానిక అడుసుమిల్లీ గోపాల కృష్ణయ్య మరియు చెఱకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాల వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. 1975వ సంవత్సరం ఆగష్టు 12వ తేదిన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చే ప్రారంభించబడిన కళాశాలకు, శనివారం నిర్వహించిన వ్యవస్థాపక దినోత్సవంలో, 1975 లో కళాశాల ప్రారంభించిన నాటి నుంచి పని చేసిన విశ్రాంత అర్థశాస్త్ర శాఖధిపతి కేశవ చంద్రశేఖర్ రావు మరియు విశ్రాంత అధ్యాపకులు ప్రస్తుత జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి. వినయ్ కుమార్ ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ ప్రసంగాలలో కళాశాల వ్యవస్థాపకుల ఆశయాలను మరియు ఆదర్శాలను వివరించారు. ఈ కళాశాల గ్రామీణ ప్రాంతంలోని చెఱకు రైతులు పిల్లలు చదువుకొనుటకు మరియు వారి యొక్క అభివృద్ధి కొరకు ఈ కళాశాలను స్థాపించారని, కళాశాల వ్యవస్థాపనకు ముఖ్య కారకులైన అడుసుమిల్లి విశ్వేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. శ్రీరామ్ మాట్లాడుతూ వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థుల యొక్క ఉజ్వల భవిష్యత్ కొరకు అద్యాపకులు దోహదపడాలని కోరారు. కళాశాల విశ్రాంత అధ్యాపకులు జె నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నతమైన పదవుల్లో ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విధ్యార్థులు పాల్గొన్నారు

MagicBot

నివాళులర్పించారు.

## ఘనంగా ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం

ఉయ్యూరు, ఆగస్టు 12 : ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. 1975వ సంవత్సరంలో ఆగస్టు 12న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రారంభించిన కళాశాల ఎందరికో విద్యనందించి ఉన్నత స్థాయికి చేరుకునేందుకు దోహదపడిందని విశ్రాంత అధ్యాపకులు కె. చంద్ర శేఖర్‌రావు, వినయ్ కుమార్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో చెరకు రైతుల పిల్లలు విద్యనభ్యసించేందుకు అడుసుమిల్లి విశ్వేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణ కళాశాలను స్థాపించారని ప్రిన్సిపాల్ వి.శ్రీరామ్ తెలిపారు.

నేడే చూడండి


కంకిపాడు :
శ్రీవిజయలక్ష్మి టాకీస్
2K 3D A/C dts
రోజూ 4 ఆటలు : 11-00AM, 2-30PM, 6-00PM, 9-30PM